క్లుప్తంగా...

పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా తిమోతి



కుషాయిగూడ: ఉప్పల్ నియోజకవర్గం పాస్టర్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడిగా ఎస్.తిమోతి ఎన్నికయ్యారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లకు చెందిన అధ్యక్షులు, కార్యదర్శులు, సేవకులు ఓటింగ్‌లో పాల్గొని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా జి.ప్రభాకర్, కోశాధికారిగా సామ్యూల్ రంగారావు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా బిషప్ గుడిపల్లి రాజు, దొడ్ల విల్సన్, జరూషాలెం ముత్తయ్యలు వ్యవహరించారు. ఈ సందర్భంగా తిమోతి మాట్లాడుతూ తనపై విశ్వాసంతో గెలిపించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ టీచర్‌కు అవార్డు



మంత్రి చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న ప్రసన్న

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని శ్రీరమణపురానికి చెందిన గడ్డం లక్ష్మీ ప్రసన్న అంబర్‌పేట ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా ఉత్తమ సేవలు అందిస్తున్నందున ఐ ఫౌండేషన్ సంస్థ ఉత్తమ టీచర్ అవార్డును ప్రకటించింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి ఆమెకు అవార్డు అందజేశారు. ఐ ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్, టీఆర్ఎస్ నేత గడ్డం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి



పద్మ కుటుంబాన్ని పరామర్శిస్తున్న బండి సంజయ్

రామంతాపూర్: మున్నూరు కాపు మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బండి పద్మ భర్త బండి భిక్షపతి ఇటీవల దివంగతులయ్యారు. ఈ మేకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ బుధవారం హబ్సిగూడలో బండి పద్మ కుటుంబాన్ని కలిసి పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండి భిక్షపతి సంఘానికి ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, బీజేపీ మున్నూరు కాపు సంఘం నేతలు పాల్గొన్నారు.

ఇన్‌స్పెక్టర్‌కు మేయర్ సత్కారం



బోడుప్పల్: నూతనంగా బాధ్యతలు చేపట్టిన మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ సైదులును బుధవారం బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, నేతలు కొత్త చక్రపాణిగౌడ్, కాటపల్లి రాంచంద్రారెడ్డి, పులకండ్ల కీర్తన్‌రెడ్డి, ఉప్పరి విజయ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.

ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలి



ఆరోగ్య మేళాలో మేయర్ సామల బుచ్చిరెడ్డి

బోడుప్పల్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. బోడుప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన ఆరోగ్య మేళా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ కుంభం కిరణ్‌కుమార్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ రవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రుద్రహోమం



గౌతంనగర్: మాస శివరాత్రి సందర్భంగా ఉత్తంనగర్ శ్రీదుర్గా జ్యోతిష్యాలయంలో బుధవారం ఉదయం 6:30 గంటలకు ప్రత్యేక పూజలు, రుద్రహోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు మూగు నాగరాజు శర్మ, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మల్కాజిగిరి బీఆర్ఎస్‌లో వీడని సందిగ్ధత

- మౌనం వీడని అధిష్ఠానం.
- వేచిచూసే ధోరణిలో మైనంపల్లి
- సంక్షేమ కార్యక్రమాలు వాయిదా
- ఆందోళన వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు



అల్వాల్: రాష్ట్రమంతా ఎన్నికల హడావుడి మొదలైంది. బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటనతో పార్టీ అభ్యర్థులు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి చెప్పుకోవడంతో పాటు పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో ఇందుకు భిన్నంగా ఉంది. పార్టీ అభ్యర్థి ప్రకటన వచ్చినప్పటికీ సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తన కుమారుడికి టికెట్ లభించకపోవడంతో పార్టీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు తన నిర్ణయాన్ని త్వరలో ప్రకటిస్తానని తెలిపారు. దీంతో పార్టీలో అయోమయం ఏర్పడింది. ఆయన పార్టీలో కొనసాగుతారా మరో పార్టీలోకి వెళ్తారా? అనే చర్చ ఊపందుకుంది. మొదట వారం గడువులోగా తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని తిరుపతిలో ప్రకటించిన మైనంపల్లి వారం తర్వాత మళ్లీ తిరుపతిలోనే మరింత సమయం పడుతుందని తెలిపారు. కాగా మొదటగా మాట్లాడినప్పుడు పార్టీ పట్ల ఆవేశపూరితంగా మాట్లాడిన ఆయన మెత్తబడినట్లు కనిపించింది. మరోవైపు కాంగ్రెస్ పార్టీతో సంప్రదింపులు జరుపుతున్నారని లీకులు వస్తున్నాయి. దీంతో పార్టీ క్యాడర్‌లో అయోమయం నెలకొంది.

రెండు వర్గాలుగా బీఆర్ఎస్..

తెలుగుదేశం పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి వచ్చిన మైనంపల్లి హన్మంతరావు మల్కాజిగిరి నియోజకవర్గంలో తన మద్దతుదారులకు పదవులు కట్టబెట్టడంతోపాటు పార్టీలో వారికే ప్రాధాన్యత కల్పించారని విమర్శలు ఉన్నాయి. నియోజకవర్గాన్ని తన గుప్పిట్లో ఉంచుకున్నారని పలువురు వాపోతున్నారు. పార్టీని వీడతారని వార్తలు వస్తుండంతో ఇన్నాళ్లు నిశబ్ధంగా ఉన్న నాయకులు పార్టీలో తమ ఉనికి చాటుకుంటూ సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ పరిణామాలతో పార్టీలో మైనంపల్లి అనుకూల వ్యతిరేక వర్గాలుగా ఏర్పడినట్లు స్థానికంగా పుకార్లు వస్తున్నాయి. మైనంపల్లి వ్యతిరేక వర్గం పలువురు పార్టీ నేతలతో చర్చలు సైతం జరిపారని తెలిసింది.

వాయిదాపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు

రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయి. మల్కాజిగిరిలో ఇటీవల సంక్షేమ కార్యక్రమాల పంపిణీకి గ్రహణం పట్టినట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా షాదీముబారక్, కల్యాణలక్ష్మీ, దళితబంధు పథకాల పంపిణీ వాయిదా పడుతుండటమే ఇందుకు నిదర్శనం. లబ్ధిదారులు నిరాశకు గురువుతున్నారు. రాజకీయంలో మార్పులకు సంక్షేమ కార్యక్రమాలు ముడి పెట్టవద్దని అధికారుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీలో మొదలైన చర్చ

అధికార పార్టీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కాంగ్రెస్‌లోకి వస్తున్నారంటూ వార్తలు రావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో చర్చ మొదలైంది. డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రచారం చేసుకుంటున్న నందికంటి శ్రీధర్ సైతం పార్టీ ముఖ్య అనుచరులు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ వారి వైఖరిని తెలుసుకుంటున్నారు. పార్టీలో జరిగే పరిణామాలకు అనుగుణంగా తన నిర్ణయం ఉంటుందని తెలియజేస్తున్నారు. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసిన బీసీ నాయకుడిని పార్టీ పక్కన పెట్టదని నమ్ముతున్నారు. పార్టీలో ఇతర నాయకుల చేరికల పట్ల తన వైఖరిని అధిష్టానం వద్ద స్పష్టం చేసినట్లు తెలిసింది. మరోవైపు పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తున్నారు. ఏదిఏమైనా బీఆర్ఎస్ అధిష్టానం మౌనం వీడి ఒక ప్రకటన చేయడం లేదా ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తన నిర్ణయాన్ని వెల్లడిస్తేనే మల్కాజిగిరిలో రాజకీయ స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ఉచితంగా మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



ఏసీపీ నరేష్‌రెడ్డికి ప్రతిమను అందజేస్తున్న ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు

ఉప్పల్: ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వినాయక ఉత్సవాల సందర్భంగా ఉచితంగా పంపిణీ చేసే వినాయక ప్రతిమలను బుధవారం నుంచి ప్రారంభించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో ఉత్సవ సమితి ప్రతినిధులతో కలిసి ఉప్పల్ తహసీల్దార్ వెంకట నర్సింహరెడ్డి, మల్కాజిగిరి ఏసీపీ నరేష్‌రెడ్డి, ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ గోవింద్‌రెడ్డి, ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌కు వినాయక ప్రతిమలను అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షుడు కుడుముల ప్రదీప్‌రెడ్డి, ఈరెల్లి రవీందర్ రెడ్డి, అన్య బాలకృష్ణ, బాషపల్లి నిరంజన్‌చారి, రాం రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై చెత్త వేసిన వారికి జరిమానా



రోడ్డుపై చెత్త వేసిన వారికి జరిమానా విధిస్తున్న మున్సిపల్ సిబ్బంది

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రోడ్డుపై చెత్త వేస్తే జరిమానా తప్పదని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఇస్లావత్ నమ్య హెచ్చరించారు. రోడ్డుపై చెత్త వేసినందుకు బాలాజీ రెసిడెన్సీలో నివాసం ఉంటున్న ఖాజా నసీరుద్దీన్‌కు రూ.5 వేల జరిమానా విధించారు. ఎన్నిసార్లు అవగాహన కల్పించినా కొంతమంది బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్నారని, అందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రోడ్లపై చెత్త వేస్తున్న వారిని గుర్తించి జరిమానా వేస్తున్నట్లు చెప్పారు.

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ



దివ్యాంగులకు ఉపకరణాలను అందజేస్తున్న డీఈవో విజయకుమారి

ఉప్పల్: ఉప్పల్ భవిత కేంద్రంలో బుధవారం తెలంగాణ ప్రభుత్వం, కృతిమ అవయవాల కార్పొరేషన్ సంయుక్తాధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు కృతిమ అవయవాలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి డీఈవో విజయకుమారి, ఎంఈవో శశిధర్ చేతులమీదుగా ఉపకరణాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులైన విద్యార్థులకు ఈ ఉపకరణాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 15 మండలాల నుంచి 71 మంది దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు.

పాత దొంగ అరెస్ట్



భాస్కర్(ఫైల్)

మల్కాజిగిరి: పాత దొంగను మల్కాజిగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. డీఐ జి.జగన్నాథ్ వివరాల ప్రకారం.. ఓల్డ్ మల్కాజిగిరికి చెందిన పోతుల భాస్కర్(32) కూలి. సులువుగా డబ్బులు సంపాదించుకోవడం కోసం దొంగతనాలను ఎంచుకున్నాడు. గతంలో సిద్దిపేట జిల్లా రాయప్రోల్ ఇతర పోలీస్‌స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డాడు. ఈ నెల 8వ తేదీన ఓల్డ్ మల్కాజిగిరి వరదారెడ్డినగర్ కాలనీకి చెందిన రేఖ తన ఇంట్లో చోరీ జరిగిందని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. మల్కాజిగిరి రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం భాస్కర్‌ను అదుపులోకి తీసుకున్నారు. బంగారు గొలుసు, ఉంగరం, వెండి ఆభరణాలు, రూ.1.5 లక్షలను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

బీసీల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలి

మల్లాపూర్: బీసీల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని బీసీ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య అన్నారు. నాచారం డివిజన్‌కు చెందిన దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ బొజ్జ రాకేష్ ఆధ్వర్యంలో బుధవారం సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఎస్సీ, బీసీ, ఎస్టీ వర్గాలపై జరుగుతున్న దాడులను ఖండించాలని చర్చించారు. కార్యక్రమంలో సంపత్, దళిత జన సమితి ఉపాధ్యక్షుడు బొజ్జ రమేష్, దళిత కార్మిక విభాగం అధ్యక్షుడు గంగాధర్, పరమేశ్వర్ ఉన్నారు.

తపాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న పోస్ట్ మాస్టర్ జనరల్ శ్రీలత

గౌతంనగర్: తపాలశాఖ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఐపీవోఎస్(పోస్ట్ మాస్టర్ జనరల్) అధికారిణి శ్రీలత అన్నారు. కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో పోస్టల్ శాఖ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఇంటికి చేరాలని డక్ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని బుధవారం మల్కాజిగిరిలోని ముదిరాజ్ సంఘం భవనంలో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 150 సంవత్సరాల చరిత్ర ఉన్న పోస్టల్ శాఖ సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా ఎన్నో పాలసీలు ఉన్నాయని వివరించారు. కార్పొరేటర్లు మేకల సునీతయాదవ్, రాజ్యలక్ష్మీ, గున్నాల సునీతయాదవ్, శ్రావణ్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించండి



సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబితాకిషోర్

అల్వాల్: అభివృద్ధి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితాకిషోర్ అన్నారు. డివిజన్ పరిధిలోని అంబేడ్కర్‌నగర్‌లో రూ.20 లక్షలతో కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ అరుణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రావు, బస్తీవాసులు అమృత, స్వప్న, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



మేడిపల్లి: రాచకొండ కమిషనరేట్ మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండప నిర్వాహకులు, కాలనీవాసులతో బుధవారం అవగాహన సమావేశాన్ని పీర్జాదిగూడలోని బండి గార్డెన్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ హాజరయ్యారు. ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని, మండపాల నిర్వాహకులు అన్ని అనుమతులు తీసుకోవాలని అన్నారు. అందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

ట్యాంకర్ నుంచి డీజిల్ చోరీ

ఇద్దరిని అరెస్టు చేసిన మేడిపల్లి పోలీసులు

మేడిపల్లి: ఆయిల్ ట్యాంకర్ నుంచి అక్రమంగా డీజిల్‌ను చోరీ చేసి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని మూసాపేట్‌కు చెందిన మహమ్మద్ హాజి(58) డీజిల్ ట్యాంకర్ ఓనర్, మల్లాపూర్ సూర్యనగర్‌కు చెందిన జంగయ్య(27) ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్. బుధవారం చెంగిచెర్ల ఐవోసీఎల్ నుంచి ట్యాంకర్‌లో డీజిల్ లోడ్ చేసుకుని తీసుకువెళ్లాల్సిన ప్రాంతానికి వెళ్లకుండా సమీపంలోని కనకదుర్గాకాలనీలో ట్యాంకర్‌ను నిలిపి అక్రమంగా డీజిల్ దొంగిలించి విక్రయిస్తుండగా మల్కాజిగిరి ఎస్‌వోటీ పోలీసులు దాడిచేసి ట్యాంకర్ ఓనర్ మహ్మద్ హాజి, డ్రైవర్ జంగయ్యను అదుపులోకి తీసుకుని 60 లీటర్ల డీజిల్‌ను స్వాధీనం చేసుకుని మేడిపల్లి పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గురువులకు సన్మానం



మేడిపల్లి: విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేసేది గురువులేనని సీనియర్ నాయకులు బైటింటి శారదా ఈశ్వర్‌రెడ్డి అన్నారు. సిరి పాఠశాలలో బుధవారం గురుపూజోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గురువులను ఘనంగా సన్మానించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

కాప్రా: ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి బుధవారం కాప్రా డివిజన్‌లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. బృందావన్‌కాలనీ, ఎల్లారెడ్డిగూడ, మల్లికార్జునగర్ కాలనీల్లో దాదాపు రూ.94 లక్షలతో చేపట్టే సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా తాను కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సూడుగు మహేందర్‌రెడ్డి, సుధాకర్, భాస్కర్‌రెడ్డి, రఘుపతి, శైలేష్‌రెడ్డి, మహేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం ఆయుష్మాన్ భవ



ఉప్పల్ పీహెచ్‌సీలో ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

ఉప్పల్: ప్రభుత్వ వైద్యశాలలో సేవలను విస్తృతం చేసేందుకు ఆయుష్మాన్ భవ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువయ్యేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఉప్పల్ ప్రాథమిక వైద్య కేంద్రంలో ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో డా.సౌందర్య లత, సూపర్‌వైజర్ బోగ ప్రకాష్, లేతాకులు రఘుపతిరెడ్డి, సంతోష్‌రెడ్డి, బద్దం భాస్కర్, శైలేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయభేరిని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న కొలను హనుమంతరెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి

ఉప్పల్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 17న తుక్కుగూడలో నిర్వహించే విజయభేరి సభకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కొలను హనుమంతరెడ్డి తెలిపారు. బుధవారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపు 10 లక్షల మందితో ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉప్పల్ నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్లనున్నట్లు తెలిపారు. సన్నాహక సభలో పెద్ద ఎత్తున జనం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మేకల శివారెడ్డి, మేడల మల్లికార్జున్‌గౌడ్, అంజిరెడ్డి, రాఘవరెడ్డి, పాలిపాక అంజయ్య, పత్తి కుమార్, మహ్మద్ రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

హబ్సిగూడ: కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ నెల 17న తుక్కుగూడలో నిర్వహించే విజయభేరి సభను విజయవంతం చేయాలని విజయభేరి సభ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలను హన్మంత్‌రెడ్డి అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం హబ్సిగూడలో సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. నాయకులు మేకల శివారెడ్డి, మేడల మల్లిఖార్జున్‌గౌడ్, అంజిరెడ్డి, రాఘవరెడ్డి, అంజయ్య, పత్తి కుమార్, సంజీవరెడ్డి, సుధాకర్ రెడ్డి, రఫిక్, నవీన్, వినోద్ ముదిరాజ్, సంజయ్ జైన్, మదర్‌వలీ, సుధాకరశెట్టి, రాజ్యలక్ష్మీ, కృష్ణ, రమేష్‌గౌడ్, అబ్దుల్ రషీద్, ఆషు, గణేష్‌నాయక్, సంతోష్, షబ్బీర్ అలీ, రమేష్‌నాయక్, కిషన్‌నాయక్, కల్పనారెడ్డి, జమీల బేగం, లక్ష్మీ పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం ప్రారంభం



మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్ ఆర్‌కేనగర్‌లో నూతనంగా నిర్మించిన సీనియర్ సిటిజన్స్ హాల్, ఇండోర్ స్టేడియంను స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, నాయకులు జీఎన్వీ సతీష్‌కుమార్, పిట్ల శ్రీనివాస్, సోమశేఖర్, రాఘవేంద్రగుప్తా, రవికిరణ్, సాయినాథ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధిలో కేంద్రానిది కీలకపాత్ర



మాట్లాడుతున్న మురళీధర్‌రావు

బోడుప్పల్: తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని బీజేపీ జాతీయ నాయకులు, మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి పి.మురళీధర్‌రావు అన్నారు. బోడుప్పల్ తిరుమల పద్మావతి గార్డెన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిర్వహించిన తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ పాత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులు సుదర్శన్‌రెడ్డి, కొమ్మిడి శోభ, జిల్లా ఉపాధ్యక్షుడు రాసాల నర్సింగ్‌రావు, కార్పొరేటర్లు సామల పవన్‌రెడ్డి, కుంభం కిరణ్‌కుమార్‌రెడ్డి, బోడుప్పల్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉప్పల్‌లో గులాబీ జెండా ఎగరడం ఖాయం



సైనిక్‌పురి కార్యాలయంలో పార్టీ నేతలతో బండారి లక్ష్మారెడ్డి

కాప్రా: ఉప్పల్ నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ నేతలు అన్నారు. గతంలో కంటే ఈ సారి భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మంగళవారం సైనిక్‌పురిలోని ఆయన కార్యాలయంలో పలువురు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేట్లు, పార్టీ డివిజన్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ నిర్ణయించిన అభ్యర్థి బీఎల్ఆర్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. గ్రూపు రాజకీయాలకు తావులేకుండా అంతా కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థి బీఎల్ఆర్‌ను గెలిపించి ఉప్పల్ నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్‌కు కంచుకోటగా మారిందని, బీఎల్ఆర్ గెలుపు ఖాయమన్నారు.

ప్రచార రథం ప్రారంభం

బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి నిక్‌పురిలోని తన కార్యాలయం వద్ద మంగళవారం ప్రచార రథాన్ని ప్రారంభించారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్లు స్వర్ణరాజ్, ప్రభుదాస్, దేవేందర్‌రెడ్డి, శాంతి సాయిజెన్ శేఖర్, బన్నాల గీత ప్రవీణ్, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నేతలు కొత్త రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, గొల్లూరి అంజయ్య, గోపు సరస్వతి సదానంద్, గంధం జోత్స్న, నాగేశ్వరరావు, మేకల హనుమంత్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, కాసం మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.